RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER



ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక : 240 - పేజీలు : 6 - వెల : రూ : 3 - మంగళవారం 23 , జనవరి 2024

# జగన్ సర్కార్ గుడ్ న్యూస్



అనంతపురం, జనవరి 22: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా పర్యటన ఖరారైంది. ఈనెల 23న సీఎం జగన్ ఉరవకొండలో పర్యటిస్తారు. డ్వాక్రా మహిళా సంఘాల ఖాతాల్లో వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధులను జమ చేయనున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొదుపు సంఘాల మహిళలకు అండగా నిలిచేందుకు ఈ పథకాన్ని రూపొందించారు. 2019 ఏప్రిల్ 11 నాటికి బకాయిలున్న రుణాలన్నీ నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళలకు నేరుగా అందజేస్తానని పాదయాత్ర సందర్భంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు సీఎం జగన్.. వైఎస్సార్ ఆసరా పథకం కింద ఆర్థిక సాయం అందజేస్తున్నారు. నిర్దేశించిన గడవు నాటికి డ్వాక్రా మహిళా సంఘాలకు మొత్తం రూ. 25,570 కోట్ల రూపాయల అప్పు ఉండగా.. ఇప్పటి వరకు మూడు విడతల్లో రూ. 19,175 కోట్ల రూపాయలను సీఎం జగన్ మహిళల ఖాతాల్లో జమ చేశారు. జనవరి 23న నాల్గవ విడతలో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండలో రూ. 6,394 కోట్ల రూపాయలను డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ చేయనున్నారు. దీంతో ఇచ్చిన మాట మేరకు గత ఎన్నికల నాటికి బకాయి పడిన రూ. 25,570 కోట్ల రూపాయలను పొదుపు సంఘాల ఖాతాల్లో జమచేయనున్నారు. మొత్తం 79 లక్షల మంది మహిళలు లబ్ది పొందనున్నారు. ఈనెల 23న ఉదయం10:30 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉరవకొండకు చేరుకుంటారు. ఉదయం10.50 గంటలకు ఉరవకొండ బైపాస్ రోడ్డు సమీపంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం బటన్ నొక్కి వైఎస్సార్ ఆసరా పథకం నిధులను విడుదల చేయనున్నారు. ఉరవకొండలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పర్యవేక్షిస్తున్నారు. సీఎం జగన్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ గౌతమి తెలిపారు.

# అయోధ్య బాల రామయ్య..

## రోజువారీ పూజ షెడ్యూల్ ఇదే.



అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సోమవారం కనుల పండువగా ముగిసింది. రామజన్మభూమిలోని ఆలయంలో రామ్‌లల్లా భక్తులకు దర్శనమిచ్చారు. ఇక మంగళవారం నుంచి సామాన్య భక్తులకు దర్శనం భాగ్యం కలుగనున్నది. ఈ క్రమంలో రామ మందిరంలో రోజువారీ పూజా కార్యక్రమాలకు సబంధించిన విధివిధానాలు, షెడ్యూల్ ఖరారు చేశారు. 'శ్రీరామోపాసన' పేరుతో కోడ్‌ను రూపొందించారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి పూజలు, అలంకరణకు సన్నాహాలు మొదలవుతాయి. వేకువ జామున 4గంటలకు రామ్‌లల్లాను మేల్కొలుపుతారు. ఇంతకు ముందు ఐదుసార్లు హారతి ఇవ్వగా.. భవిష్యత్‌లో అనే కూడా అలాగే కొనసాగనున్నది.శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ రామ్‌లల్లాకు ప్రతిగంటకు పండ్లు, పాలు అందించనున్నది. ఆలయం ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు తెరిచి ఉంటుంది. ప్రస్తుతం ఆలయానికి భక్తులు భారీగా తరలివస్తుండడంతో దర్శనానికి 14 నుంచి 15గంటలు పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. స్వామివారి వస్త్రాలంకరణ, వస్త్రాల రంగు రోజును బట్టి ఉంటుందని పండితులు తెలిపారు. 1949 నుంచి కొనసాగుతున్న సంప్రదాయం కొనసాగుతుందని తెలిపారు. రామ్‌లల్లాకు సాధారణ రోజుల్లో సోమవారం తెలుపు రంగు వస్త్రాలు, ప్రత్యేక సందర్భాల్లో పసుపురంగు దుస్తుల్లో అలంకరణ చేస్తారు. మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపు, శుక్రవారం లేత పసుపు, క్రీమ్ కలర్ దుస్తులు, శనివారం నీలం, ఆదివారం గులాబీ రంగు వస్త్రాలను అలంకరిస్తారు. బాల రాముడి కోసం పుణేలోని హెరిటేజ్ అండ్ హ్యాండ్ వీవింగ్ రివైవల్ చారిటబుల్ ట్రస్ట్ నుంచి చేనేత వస్త్రాలను అయోధ్య ట్రస్ట్ అందించనున్నది.ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం (జనవరి 23) నుంచి బ్రహ్మ ముహూర్తంలో 3 గంటల నుంచి గర్భగుడి శుద్ధి, పూజ, అలంకరణకు సన్నాహాలు చేస్తారు. 3.30 నుంచి 4 గంటల వరకు, బాల రాముడిని, శ్రీయంత్రాన్ని మేదమంత్రాలతో మేల్కొలుపుతారు. అనంతరం మంగళ హారతి ఉంటుంది. అనంతరం కుంకుమార్చన, అలంకారం ఉంటుంది. ఆ తర్వాత శృంగార హారతి ఉంటుంది. ఉదయం 8 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం ఒంటిగంటకు భోగ్ హారతి కార్యక్రమం ఉంటుంది. ఆ తర్వాత రెండు గంటల పాటు దర్శనాలను నిలిపివేస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనాలు కొనసాగుతాయి. సాయంత్రం ఏడు గంటలకు మరోసారి హారతి ఉంటుంది.

## హై లైట్స్


### 'ఎన్ని జిమ్మిక్కులు చేసినా విచారణ తప్పదు'.. జగదీష్ రెడ్డిపై మంత్రి కోమటి రెడ్డి ఫైర్..



**తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక శాఖలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. గత పాలకులు చేసిన తప్పులను ఎత్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్ అయ్యారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్?లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఛత్తీస్ ఘఢ్ కరెంట్ కొనుగోళ్లలో దోపిడీలు బయట పెడుతున్నాననే తనపై జగదీష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు.**

నల్లగొండ, జనవరి 22: తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక శాఖలపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. గత పాలకులు చేసిన తప్పులను ఎత్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫైర్ అయ్యారు. యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ ప్లాంట్?లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఛత్తీస్ ఘఢ్ కరెంట్ కొనుగోళ్లలో దోపిడీలు బయట పెడుతున్నాననే తనపై జగదీష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా విజిలెన్స్ విచారణ, సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేపడతామన్నారు కోమటి రెడ్డి.వాటి నివేదిక తర్వాత జగదీష్ రెడ్డిని జైలుకు వెళ్లకుండా ఎవ్వరు ఆపలేరంటూ విమర్శించారు. కేసీఆర్ కుటుంబం తర్వాత జైలుకు పోయే రెండో వ్యక్తి జగదీశ్ రెడ్డే అని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఆడించే జోకర్ జగదీష్ రెడ్డి అని ఘాటుగా స్పందించారు. మద్యనిషేధంలో అక్రమంగా మందు అమ్మి జైలుకు పోయిన జగదీష్ రెడ్డి మాట్లాడటం విడ్డురం అంటూ విమర్శలు గుప్పించారు. వేల కోట్ల ఆస్తులు ఫామ్ హౌస్?లు ఎట్లొచ్చాయని నిలదీశారు. వీటన్నింటిపై తెలంగాణ ప్రజలకు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.


### దిల్‌సుఖ్‌నగర్ లో అగ్ని ప్రమాదం..



పూర్తిగా దగ్ధమైన రెండు బస్సులు..

హైదరాబాద్, జనవరి 22: హైదరాబాద్?లో ఆగి ఉన్న రెండు టీఎస్ ఆర్టీసీ బస్సులు మంటలకుగురై పూర్తిగా దగ్ధమయ్యాయి. ఇందులో ప్రయాణీకులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దిల్?సుఖ్?నగర్ బస్ డిపోలో నిలిపి ఉంచిన రెండు బస్సులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఒక బస్సు పూర్తిగా కాలిపోగా.. మరో బస్సు పాక్షికంగా దగ్ధమైంది. మంటలను గమనించిన బస్సు డిపో సెక్యూరిటీ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్లు వచ్చేలోపు అందుబాటులో ఉన్న వాటితో మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. ఈలోపు మలక్?పేట అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. బ్యాటరీలోని కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా మంటలు చెలరేగినట్లు గుర్తించారు ఫైర్ సిబ్బంది. అయితే పూర్తి స్థాయిలో ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు డిపో అధికారులు. ప్రమాదానికి గురైన రెండు బస్సులు ఆర్టీసీవే కావడం గమనార్హం. ఫైర్ యాక్సిడెంట్?కు గల ప్రధాన కారణం తెలియాల్సి ఉంది.

# అన్న కంటే ముందే జనంలోకి షర్మిల.



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏపీ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల.. గ్రౌండ్ లెవల్‌లో యాక్షన్ స్టార్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ న్యాయ జోడో యాత్రపై అసోంలో జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనకు పిలుపునిచ్చారు. రాష్ట్ర, జిల్లా కేంద్రాల్లో మౌన దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చిన షర్మిల..విశాఖలో జరిగిన కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నారు.వైసీపీ సర్కారుపై ఇప్పటికే పదునైన విమర్శలు చేసిన షర్మిల..ఇప్పుడు క్షేత్రస్థాయి పర్యాటనకు శ్రీకారం చుట్టారు. వైఎస్ షర్మిల చేపట్టిన జిల్లాల పర్యటన మంగళవారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభమై..ఈ నెల 31న కడప జిల్లాలో ముగుస్తుంది. తొలిరోజున శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో షర్మిల పర్యటిస్తారు. 24న విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో స్థానిక నేతలతో సంప్రదింపులు జరుపుతారు. 25న కాకినాడ, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాలు..26న తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలు..27న కృష్ణా, గుంటూరు, పల్నాడు జిల్లాలు..28న బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు.. 29న తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలు..30న శ్రీ సత్య సాయి, అనంతపురం, కర్నూలు జిల్లాలు..31వ తేదీన నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో షర్మిల పర్యటన కొనసాగుతుంది. ఇడుపులపాయతో షర్మిల పర్యటన ముగుస్తుంది. ఈ పర్యటనలో జిల్లాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించనున్నారు షర్మిల. ఆయా జిల్లాల్లో పార్టీ పరిస్థితి ఎలా ఉంది.. పార్టీని బలోపేతం చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై చర్చిస్తారు.వైసీపీ అభ్యర్థుల ఎంపికను దాదాపు పూర్తి చేసిన సీఎం వైఎస్ జగన్..త్వరలో ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు ఇప్పటికే జిల్లాల్లో సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు షర్మిల కూడా జిల్లాల పర్యాటనకు శ్రీకారం చుట్టడంతో ఏపీ రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. మరోవైపు రాష్ట్ర విభజన తర్వాత ఏపీ కాంగ్రెస్‌లో పూర్తిగా స్తబ్ధత ఏర్పడింది. అధిష్ఠానం పలువురు పీసీసీ నేతలను మార్చినప్పటికీ పార్టీ కేడర్‌లో ఏమాత్రం ఉత్సాహం నింపలేకపోయారు. ఇప్పుడు వైఎస్ షర్మిల ఆ పరిస్థితిని మార్చి..ఏపీలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెస్తారని అధిష్ఠానం ఆశిస్తోంది.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2

## విస్తరణకు ఖరారైన రూట్‌మ్యాప్..!



హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూట్‌మ్యాప్ ఖరారైంది. సీఎం రేవంత్ ఆదేశాలతో ఫేజ్-2 రూట్‌మ్యాప్‌ను అధికారులు సిద్ధం చేశారు. 70 కిలోమీటరల్ కొత్త మెట్రో రైలు మార్గాన్ని నిర్మించేలా అధికారులు ప్రతిపాదించారు. ఫేజ్-2 విస్తరణలో భాగంగా చాంద్రయాణగుట్ట క్రాస్‌రోడ్డు వరకు పొడిగించారు. జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ ఉన్న రెండో కారిడార్ చాంద్రయాణగుట్ట వరకు పొడిగిస్తూ ప్రతిపాదించారు. కొత్తగా మరో నాలుగు కారిడార్లలో మెట్రో రైలు మార్గం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.కారిడార్-2లో ఎంజీబీఎస్ మెట్రోస్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్లు, ఫలక్‌నుమా నుంచి చాంద్రయాణగుట్ట క్రాస్ రోడ్డు వరకు 1.5 కిలోమీటర్లు నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కారిడార్-4లో నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 29 కిలోమీటర్లు వేయాలని సూచించారు. నాగోల్, ఎల్‌బీనగర్, చాంద్రయాణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు మెట్రో వెళ్లేలా ప్రతిపాదించారు. ఇదే కారిడార్-4లో మైలార్‌దేవ్‌పల్లి నుంచి హైకోర్టు వరకు 4 కిలోమీటర్లు, కారియర్-5లో రాయదుర్గం నుంచి అమెరికన్ కాన్సులేట్ వరకు 8 కిలోమీటర్లు.. రాయదుర్గం, నానక్‌రామ్‌గూడ, విప్రో జంక్షన్ నుంచి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ వరకు మెట్రో వేయాలని ప్రతిపాదించారు.కారిడార్-6లో మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు 14 కిలోమీటర్లు ప్రతిపాదించారు. మియాపూర్, పటాన్‌చెరు, బీహెచ్‌ఈఎల్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రో లైన్ వేయాలని అధికారులు ప్రభుత్వానికి సూచించారు. కారిడార్-7లో ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు 8 కిలోమీటర్ల వరకు.. ఎల్‌బీనగర్, వనస్థలీపురం, హయత్‌నగర్ వరకు మెట్రో వెళ్లేలా ప్రతిపాదనలు చేశారు.

RNI NO:TELTEL/2022/81794

వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER

అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి





# కళ్యాణ సీతారాముల ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో స్థానిక ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి జెడ్పిటిసి కుమార్ గౌడ్ స్థానిక సర్పంచ్ నరసింహ రెడ్డిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవాలు

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలో నీ వీరారెడ్డి పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని రామిరెడ్డి భావి గ్రామంలో జి. వి. ఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 10 లక్షల రూపాయల మేంతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. కనుకుంట గ్రామంలో సిసి రోడ్డు యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఇందులో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మేయర్





మేడిపల్లి (వాస్తవ తెలంగాణ) : అయోధ్య శ్రీరామ మందిర భవ్యక్షేత్రం ప్రారంభోత్సవం, శ్రీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ఆలయాలలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య,మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల ఆనంత రెడ్డి,హరిశంకర్ రెడ్డి, కో ఆప్షన్ బోడిగే రాందాస్ గౌడ్,నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, మల్లం వెంకటేష్ గౌడ్,సత్యనారాయణ, నిర్మల, రాజరాజు, భక్తులు ఈ పూజలలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టిన పార్టీ శ్రేణులు




పాలకుర్తి, జనవరి 22(వాస్తవ తెలంగాణ) : రాహుల్ గాంధీ నయా భారత జోడోయాత్రలో భాగంగా అస్సాంలో పర్యటిస్తున్న సందర్భంగా..అక్కడి బిజెపి కార్యకర్తలు నాయకులు రాహుల్ గాంధీ పాదయాత్రను అడ్డుకున్నారు దానికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,శ్రేణులు డాం డాం మోడీ మోడీ అంటూ నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేసే హక్కు ప్రత్యేక పౌరునికి ఉన్నదని మా జన ఆదరణ చూసి బిజెపి ప్రభుత్వం ఓర్వలేక ఇలా బహిరంగంగా దాడికి దిగుతుందని వాళ్లు మండిపడ్డారు. పేదల కష్ట సుఖాలు తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ ఒక దృఢ సంకల్పంతో,ముందుకు పోతున్నారు వారిని అడ్డుకోవడం సిగ్గుచేటని వాళ్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమార్ గౌడ్ ,మండల పార్టీ కార్యదర్శి బైరు భార్గవ్, గంగు కృష్ణమూర్తి, రాష్ట్ర ఓబిసి నాయకులు పులి గణేష్ , సర్పంచులు పసులాది వెంకటేష్, పోగు శ్రీనివాస్, గుగ్గిల్ల ఆదినారాయణ పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న పాలకుర్తి మండల మహిళా అధ్యక్షురాలు మనేమ్మ ,మండల బీసీ సెల్ నాయకులు ఐలేష్,మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్ ,నాయకులు, కార్యకర్తలు , పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో శ్రీ రాముడిని దర్శించుకున్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ



## ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి

బిసంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 22 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో అతి పురాతనమైన ప్రాచీనమైన రామ మందిరం లో శ్రీ రాముడి పూజ కార్యక్రమం భాగంగా ఘనంగా శ్రీ రాముడి నామస్మరణ భజనలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షేట్కార్ మరియు ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి పాల్గొని శ్రీ రాముడి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో హన్మాండ్లు సెట్,కౌన్సిలార్లు వివేకానంద, బోరంచ్ మాజీ సర్పంచ్ బైండ్ల నారాయణ,బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,బిస్ వీర్ శెట్టి, పండు,సాయి చరణ్ తదితరులు ఉన్నారు

# కుచరం లో ఘనంగా శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట వేడుకలు



మనోహర బాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం, శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాలను పురస్కరించుకొని మెదక్ జిల్లా మనోహరబాద్ మండల కేంద్రమైన కుచర%శీ% లో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆలయంలో గ్రామ పురోహితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం డీజే చప్పుల్లతో, రామనామ జపాలతో, రాముల వారి కీర్తనలు, హరే రామ హరే కృష్ణ మంత్రోచ్ఛారణలతో రాముల వారి చిత్రపటాన్ని గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తూ శివాలయం చేరుకున్నారు. దారి పొడుగునా భక్తులు కాషాయ జెండాలు ధరించి భక్తిశ్రద్ధలతో రామ కీర్తనలు ఆలపించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఐ శ్రీధర్ కాషాయ జెండాలు ఊపి పూజలో పాల్గొన్నారు, అనంతరం సీతారామ లక్ష్మణులు, హనుమంతుల విగ్రహానికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కిడి నరేందర్ రెడ్డి,(బుల్లెట్ రాజు) గోవర్ధన్ రెడ్డి, విరేష్, శ్రీకాంత్ రెడ్డి, హితిష్ రెడ్డి,ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సాయి రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఇంద్ర సేన రెడ్డి , బిక్షపతి రెడ్డి, నేచర్ యూత్ ఐకాన్ సభ్యులు,గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి కీ మల్లికార్జున స్వామి కళ్యాణానికి ఆహ్వానం.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో మల్లికార్జున స్వామి కళ్యాణానికి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ నెల 28-01-2024 ఆదివారం రోజున జరిగే శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణనికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్, ఆలయా అధ్యక్షులు మమిండ్ల శ్రీనివాస్ యాదవ్., బోళ్ళబోయిన సత్యనారాయణ యాదవ్,కార్యదర్శి జలబోయిన కిట్టూ యాదవ్, కాంగ్రెస్ నాయకులూ కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



# సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్:అయోధ్యలో రాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ సందర్భంగా కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో రాములవారి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైభవంగా రాముని ఊరేగింపు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాధవి శ్రీశైలం తన సొంత ఖర్చులతో గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు.

## వై ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన రామ భక్తులు

కూసుమంచి వాస్తవ తెలంగాణ జనవరి 22 : శ్రీ అభయ ఆంజనేయ స్వామి, శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో అయోధ్య బాలా రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రతేక పూజలు చేయడం జరిగింది. వివిధ గ్రామాల భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదం తీసుకోవడం జరిగింది. జై శ్రీరామ్ జై హనుమాన్ ఓం నమఃశివాయ



# వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై రమేష్

జనవరి 22 కూసుమంచి వాస్తవ తెలంగాణ : ఈరోజు కూసుమంచి మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ను ప్రారంభించిన కూసుమంచి మండల ఎస్సై రమేష్ కుమార్ గారు నిరంతరం వ్యవసాయ కూలీల కోసం పోరాటం చేస్తూ కూలీల పక్షాన నిలబడుతున్న సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఇలాంటి క్యాలెండర్ ప్రింటింగ్ చేయించడం గొప్ప అంశంగా ఎస్ఐ గారు ప్రశంసించడం జరిగింది క్యాలెండర్ ఆవిష్కరణలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చిట్టూరి వెంకన్న గారు, మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మూడు గన్యా నాయక్, కార్మిక సంఘం మండల నాయకులు భూక్యా కోటేష్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 22 వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో సోమవారం నారాయణఖేడ్ మండలం సంజీవ్రావు పెట్ కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీ ఎం.బుజ్జమ్మ గారికి దవాఖాన ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి గారి సహాయ నిధి ద్వారా 20,000/- చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసిన నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.



# పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రికెట్ కిట్లు పంపిణీ



జనవరి 22 ఖమ్మం వాస్తవ తెలంగాణ : ఈ రోజు వరంగల్ క్రాస్ రోడ్ పరిధి లోని శ్రీ రామ్ నగర్ లో పి. ఎస్. ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా క్రికెట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్,రూరల్ మండల నాయకులు వెంపటి.రవి,ఎన్.పి చారి,గ్రామ కాంగ్రెస్ నాయకులు శేష్ రెడ్డి,ఏం.డీ.హుస్సేన్,రాజు,భుజంగ రెడ్డి,రమేష్,శ్రీనివాస్ రెడ్డి,శివ లింగం,కిరణ్ కుమార్ వీరి తో పాటు సి.పి. ఐ నాయకులు దండి. రంగారావు,వేంపటి.సురేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు

